# సురవరం ప్రతాపరెడ్డి పార్క్ ను సంరక్షించండి

### బిఆర్ఎస్ నాయకులు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** శనివారం వనపర్తి మున్సిపల్ కమిషనర్కుసురవరం ప్రతాపరెడ్డి పార్కును సంరక్షించాలని బి ఆర్ ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపట్టణములో అన్ని పార్కుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు.అందులో భాగంగానే వనపర్తి మొట్టమొదటి శాసనసభ్యులు సురవరం ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం 22 వార్డ్(ఎం.ఎల్. ఏ క్యాంప్ కార్యాలయం ప్రక్కన) తన కూతురు సింగిరెడ్డి, ప్రత్యూష సహకారముతో09.09.2020 రోజున విగ్రహ ఆవిష్కరణ జరిపి సుందరంగా పార్కును ఏర్పాటు చేసారు.ఇట్టి పార్క్ నేడు ఏటువంటి అలనా పాలనా లేక మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణ కరువై కళావిహీనంగా తయారైంది. అందులో ఉన్న మొక్కలు నీళ్ళు లేక ఎండిపోయి చెత్తాచెదారంతో నిండిపోయింది.కాబట్టి వెంటనే సురవరం ప్రతాపరెడ్డి పార్క్ నందు సిబ్బందిని నియమించి మొక్కలు ఎండిపోకుండా, పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ పార్కును అభివృద్ధి చేయడం వల్ల పక్కనే ఉన్న బస్ స్టాఫ్ ప్రయాణికులు సేదతీరడానికి అవకాశం ఉంటుంది.కాబట్టి చర్యలు తీసుకోవాలని వారువిజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ జోయబ్ హుస్సేన్, సబిరెడ్డి గంగారెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# రాజకీయ, రసాయన శాస్త్రజ్ఞుడు కాన్సిరాం జయంతి వేడుకలు..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 15 :** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో.. మంచిర్యాల జిల్లా కేంద్రంలో, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షిరాం జయంతి వేడుకను ఘనంగా నిర్వహించిన బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. అంబేద్కర్ చౌరస్తాలో.. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసిన నాయకులు. కాన్సిరాం బహుజనులకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం

కార్యకర్తలను ఉద్దేశించి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... అనగారిన వర్గాల అభ్యున్నతే నా లక్ష్యం అని సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయుడు కాన్షిరాం అన్నారు.

భారత దేశ రాజకీయాల్లో ఒక సామాన్యుడు సైకిల్ పై బయలుదేరి, విజయతీరాన్ని చేరుకున్నాడన్నారు. చరిత్ర మరిచిన బహుజన మహ నీయులందరినీ భారతదేశానికి, ప్రపంచానికి పరిచయం చేసింది కాన్షిరా అన్నారు.

భారత దేశ రాజకీయాల్లో, రాజకీయ రసాయన శాస్త్రజ్ఞుడు కాన్సిరాం అని కొనియాడారు. ముల్కల్ల రాజేంద్రప్రసాద్,వారి ఆశయ సాధన తో పార్టీని జిల్లాలో గ్రామ గ్రామానికి తీసుక వెళ్తామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్యాన్ని చేరుకుంటామనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో.. చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, అధ్యక్షతన బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్,మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్, మంచిర్యాల పట్టణ నాయకులు మడిపల్లి రాములు, జిల్లా నాయకులు చెన్నూరి రాజు,కుమ్మరి కృష్ణ చైతన్య, సుందిళ్ల అశోక్, బేడ్డల రవి, తదితరులు పాల్గొన్నారు.




# మాదిగ శక్తి అద్వర్యంలో కాన్షీరాం జయంతి వేడుక





**కాన్షిరాం ఆశయాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో పెద్దపల్లిలో బి సి నీ ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం.**

**మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి అధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాన్యావార్ కాన్శిరాం నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాన్షి రాం 91వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి కాన్షి రాం నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ మాన్య వార్ కాన్షీ రాం ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పటికీ మెజార్టీ ప్రజలు రాజ్యాధికాం–నికి దూరంగ వుండడం,ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు అగ్రవర్ణ రాజకీయ పార్టీలకు వారి జండాలను మోసే కూలీలుగా చూడడం, మెజార్టీ ప్రజల్నదరిని దోపిడీ కులాలు పెడుతున్న చిత్రహింసల్ని చూసి చలించిన కాన్షి రామ్ తన ఉద్యోగాన్ని వదులుకుని , చివరకు కుటుంబాన్ని సైతం వదులుకొని దేశప్రజలందరిని రాజ్యాధికారం భాగస్వాములను చేయడానికి కాశ్మీరం నుండి కన్యకుమారి వరకు సైకిల్ యాత్ర చేసి చెల్లా చెదురుగా ఉన్న కులాలను ఒక్కటిగా చేసి బారత దేశానికే గుండె కాయ అయినటువంటి ఉత్తర్ ప్రదేశ్ లో బహుజనా రాజ్యాన్ని స్థాపించినటువంటి గొప్ప నాయకులు మాన్య వార్ కాన్షి రామ్ అన్నారు.ఆయన మన ముందు లేకపోయినప్పటికీ ఆయన చూపిన మార్గం, అందించిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా బి సి బిడ్డనే గెలిపించు కొనుటకు బిడ్డీజీవులమైన మనమందరం అన్ని కులాలను, మతాలను కలుపుకొని ముందుకు పోవలసిన అవసరం ఎంతైన ఉన్నదని అన్నాను.

తాడూరి శ్రీమాన్, డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీ బీసీ మైనారీటీలందరు ఐకమత్యంతో ఉండి కాన్షి రామ్ ఆశయాలకు అనుగుణంగా బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని, దేశంలో కులగణన చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రామగిరి చంద్రమౌళి,గద్దల వినయ్ కుమార్, తూముల శ్రీనివాస్ పటేల్, బొడ్డు పల్లి రామ్మూర్తి ,బొంకూరి నరేందర్, కుక్క అశోక్, కల్లెపల్లి సతీష్, తాళ్లపల్లి అంజయ్య, బొరగల్ల రాంబాబు, ఆర్న కొండ ఈశ్వర్,పులిపాక రాజు, కుక్క శ్రవణ్ బొంకూరి నవీన్, పల్లె రాజేందర్ ,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన మెరుగు కుమార్ గౌడ్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు



**బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం,**

**ఒకరికి ఉద్యోగం కల్పించాలని కలెక్టర్ తో మాట్లాడిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** పెద్దంపేట గ్రామానికి చెందిన మెరుగు కుమార్ గౌడ్ ఉద్యోగ బాధ్యతల రీత్యా పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామంలో మహిళా సమైక్య గ్రూపుల మీటింగ్ కు ఇంటి నుండి బయలుదేరే సమయంలో బ్రాహ్మణపల్లి చౌరస్తా ఎంపీడీవో ఆఫీస్ వద్ద బుగ్గ దారి నుండి వస్తున్న లారీ అధిక వేగంతో వచ్చి డ్యాష్ చేయడం వల్ల బైక్పై వెళున్న కుమార్ గౌడ్ ని ఢీకొట్టడం వల్ల తలకు బలమైన గాయం తగిలి రక్త శ్రావం జరిగి చనిపోవడం జరిగిందని ఆవేదన చెందారు అట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఠాకూర్ అయోధ్య సింగ్,బీసీ సెల్ అధ్యక్షులు పెండ్యాల మహేష్,మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ చనిపోయిన బాధ్యత కుటుంబానికి లారీ ఓనర్ తో కోటి రూపాయల ఆర్థిక సాయం చేయాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి భాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలనీ కోరారు

## ఎన్టిపిసి భూనిర్వాసితులను ఆదుకోవాలి



**అగ్నిధార న్యూస్ ( రామగుండం):** ఎన్టిపిసి భూ నిర్వాసితులను ఆదుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ నీ వడ్డేపల్లి రామ్ చెందర్ ను బాధితులు కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎన్టిపిసి జ్యోతి భవన్ లో రాంచందర్ మర్యాదపూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా శర్మానించారు. అనంతరం భూనిర్వాసితులు ఎన్టిపిసి సంస్థ కోసం భూములు కోల్పోయిన భాదితులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. మూడవ జెనరేషన్ కి కూడా ఉద్యోగాలు ఇచ్చేలాగా చట్టం తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చందనగిరి శివప్రసాద్ ఈదునూరి సతీష్ ఈదునూరి వినోద్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# డబల్ బెడ్ రూమ్ లకు విద్యుత్ సౌకర్యం కల్పించాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మీటర్లు ప్యానెల్ బోర్డ్ లు ఫీట్ చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ బస్వలింగం కి డబల్ బెడ్రూమ్ సొసైటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. గత నెల 12వ తారీఖున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇండ్ల పట్టాలిచ్చి లబ్ధిదారులకు ఇల్లు అప్పచెప్పారని, అదే సమయంలో నాలుగు రోజుల్లో విద్యుత్ మీటర్లు ఫిట్ చేయాలని విద్యుత్ ఏఈ కి సొంతంగా నాలుగు లక్షలు ఇస్తానని చెప్పినప్పటికీ ఇప్పటివరకు విద్యుత్ మీటర్లు ఫిట్ చేయలేదని 28 లక్షలు విద్యుత్ కోసం సాంక్షన్ అయినప్పటికీ హౌసింగ్ డిపార్ట్మెంట్ నుంచి ఆన్లైన్ అవడం లేదని అధికారులు తెలుపుతున్నారని లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. అంతేకాకుండా డబల్ బెడ్ రూమ్ ల వద్ద మౌలిక వసుత్తుల కల్పించడానికి అధికారులు తగిన చర్య తీసుకోవాలని బ్లాకుల పైకి వాటర్ సప్లై కోసం పైపులు వేసి వాటికి క్లాంపులు బిగించలేదని దానివల్ల పైపులు విరిగిపోతున్నాయి అదేవిధంగా సిసి రోడ్లు కూడా నిర్మించాలని పేర్కొనడం జరిగినది. డబల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి నరసింహ ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, బాలకృష్ణ, సుభాన్, గడ్డంకృష్ణ,వినయ్ ,లలిత ,యాదగిరి ఆచారి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో..ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



**అగ్నిధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 15 :** డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆఫ్, ఆయుర్వేద హైదరాబాద్ ఆధ్వర్యంలో.. తేదీ:17, మార్చి సోమవారం రోజున, ఉదయం 10:00 గంటల నుండి, సాయంత్రం 6:00 గంటల వరకు మందమర్రి లోనీ,సి ఈ ఆర్ క్లబ్ లో డాక్టర్ విశ్వనాథ మహర్షి (మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హైదరాబాద్) ఆధ్వర్యంలో.. ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించబడును.కావున ఈ వైద్య శిబిరానికి ఇంతకు ముందు హాజరైన వారు ఇప్పుడు కొత్తగా వైద్యం కోసం వచ్చే వారు అందరూ హాజరై ఈ అవకాశమును ఉపయోగించు కోగలరు.

# ఉగాది కల ఉత్సవ్ పురస్కారానికి సింగరేణి ఉద్యోగి

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తార ఆర్ట్స్ అకాడమీ భారత ఉగాది కల ఉత్సవ్ పురస్కారాలు 2025 అవార్డ్ కు సింగరేణి ఉద్యోగి ఎంపికయ్యాడు.సివిల్ డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్న వాల్ ఆపరేటర్ కుందూరు బుచ్చయ్య కోవిడ్,సింగరేణి రెస్క్యూ లలో క్లిష్టమైన పరిస్థితుల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డ్ కు ఎంపిక చేశారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో మధ్యప్రదేశ్ అధికారి పరికిపండ్ల నరహరి,సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా బుచ్చయ్యకు వార్డు చేశారు.అవార్డు కు ఎంపిక తార ఆర్ట్స్ కమిటీ అధ్యక్షులు రాజేష్ తో పాటు ఇతర కమిటీ సభ్యులు,సింగరేణి యజమాన్యానికి బుచ్చయ్య ధన్యవాదాలు తెలిపారు.

# మట్టి లారీ ఓవర్ స్పీడ్ వల్లే దుర్మరణం

**బాదితునికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్**



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** మట్టి లారీ ఓవర్ స్పీడ్ వల్లే "మేరుగు కుమారస్వామి" దుర్మరణం చెందాడని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య లు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దంపేట అందరం అంతర్గాం మండలం పెద్దంపేటకు చెందిన మేరుగు కుమారస్వామి (42) యదివిదిగా ఉద్యోగ విధుల నిమిత్తం పాలకుర్తి మండలం వెళుతుండగా సుమారు ఉ,,10.30 గంటల సమయంలో బ్రాహ్మణపల్లి ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో ఓవర్ స్పీడ్తో మట్టి లారీ గుద్ది వేయడం ద్వారానే బైక్, హెల్మెట్ పగిలి, తల చిట్లి పోయి చనిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు, ఇలా చూస్తూ పోతే ఇంకా చాలా ప్రాణాలు గాలిలో కలిసిపోయే అవకాశం ఉందని, వెంటనే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి మట్టి, బూడిద, ఇసుక వాహనాల ఓవర్ స్పీడ్ నియంత్రించే ఏర్పాటు చేయాలని, అక్రమ దందాలను అరికట్టాలని కోరారు, లేనిచో ప్రభుత్వ ఆఫీసుల ముందు ప్రజా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

